బాల పురస్కార్ అవార్డులకు ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 22(సాక్ష్యం న్యూస్)

మహిళా, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో 2025-2026 సంవత్సరంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు -2025 (పీఎం ఆర్ బి పి) ల కోసం అర్హులైన (5-18) సంవత్సరాల లోపు బాల బాలికలు వివిధ రంగాలలో అనగా ఆవిష్కరణ సృజనాత్మక, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక, కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర, సాంకేతిక మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాల బాలికలు 31.07.2025 వ తేది లోగా https://awards.gov.in ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి కె. శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు పూర్తి వివరాల కొరకు పై ఆన్ లైన్ వెబ్ సైట్ లేదా బాల రక్షా భవన్ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళశాల రోడ్డు ,సఖి ప్రక్కన , ఎన్ హెచ్ ఆర్ సి బిల్డింగ్, డి.సి.పి.యు విభాగం (8639601782) ను సంప్రదించాల్సిందిగా తెలిపారు

పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారం లో ఉద్రిక్తత..

ఇద్దరు యువకులు ఆత్మ హత్య యత్నం..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 22, (సాక్ష్యం న్యూస్),పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిపాలక మండలి ప్రమాణ స్వీకారం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంగళవారం ప్రమాణ స్వీకారాన్ని వద్దంటూ అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పాల్వంచ మండల పరిధిలో జగన్నాధపురం లో ఉన్న పెద్దమ్మ

తల్లి గుడికి ఇటీవల కొత్త పాలక మండలి నియమించారు.జిల్లాలో ఇద్దరు మంత్రులు చేరో కమిటీని వేసుకున్నారు. ఈ కమిటీలు స్థానికేతరుడికి పెద్దమ్మ గుడి చైర్మన్ పదవిని కట్టబెట్టడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ప్రమాణస్వీకారం జరిగే సమయంలో కూడా యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు పాల్పడే క్రమంలో ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేశారు. మళ్లీ అదే కార్యక్రమాన్ని కొనసాగించే ప్రయత్నం చేయటంతో ప్రమాణ స్వీకారం వద్ద యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు బందోబస్తు నడుమ ప్రమాణ స్వీకారం జరిపించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.కాంగ్రెస్ లోనే రెండు వర్గాలు ఉండటంతో ఈ వ్యవహారం రచ్చకెక్కింది.

ఇంటర్ ఫలితాలలో రిషి విద్యార్థుల సంచలనం

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఏప్రిల్, 22:

ఇంటర్మీడియట్ ఫలితాలలో రిషి విద్యార్థులు సంచలన విజయం సాధించారు.రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధించి పాలమూరు విద్యా ఖ్యాతిని పెంచారని కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకటయ్య

అన్నారు. ఈ సందర్భంగా చంద్రకళ వెంకట్ మాట్లాడుతూ. ఇంటర్ ఫలితాలలో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలపారు. తమ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం విభాగం నుంచి %వీజ% నందు %వీ%. భావన 468/470, 7 గురు విద్యార్థులకు 467/470 మార్కులు, బైపిసి నందు మలిహా కహేకశ 438/440, 3 గురు విద్యార్థులకు 437/440 మార్కులు, 3 గురు విద్యార్థులకు 436/440 మార్కులు సాధించారు. అలాగే రెండవ సంవత్సరం విభాగం నుండి ఎంపీసీ నందు టి.మేఘన 993/1000, 5 గురు విద్యార్థులకు 990/1000 పైగా మార్కులు, బైపిసి నందు మలిహ తహనియత్ 992/1000 మార్కులు, 5 మంది విద్యార్థులు 990/1000 పైగా మార్కులు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ , అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డీన్ భూపాల్ రెడ్డి,ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి, రాఘవేంద్ర రావు మరియు అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

ఎపిలో ఎప్పుడూ లేని ప్రగతి పరుగులు

తట్టుకోలేకే జగన్‌కు కడుపుమంట: అనగాని

అమరావతి,ఏప్రిల్22(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ చూడని ప్రగతి, సంక్షేమం ప్రస్తుతం కొనసాగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వీటిని చూసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడుపు మండుతోంది అన్నారు. ఇక, అబద్దాలు, డైవర్షన్ పాలిటిక్స్ ను అలవాటుగా మార్చుకున్న జగన్ రెడ్డి.. తన బురదను ఎదుటి వారిపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నారు అంటూ ఎద్దేవా చేశారు. సిగ్గు లేకుండా.. ఒక ఆడపిల్లను వేధించిన అధికారులను వెనకేసుకొస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, మా ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేసిన వారు పీఎస్ఆర్ అయినా, పెద్దిరెడ్డి అయినా శిక్ష తప్పదని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. అయితే, రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని తాపించి వేలాది మంది ఆడ బిడ్డల తాళిబొట్లు- తెంచి తమదే మంచి విధానమని చెప్పుకోవడం ఆధునిక గోబెల్ జగన్ రెడ్డికే చెల్లింది అంటూ మంత్రి అనగాని పేర్కొన్నారు. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు సృష్టించడంపై గతంలో కోర్టులు అనేకసార్లు నీకు, నీ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన సంగతి మరిచిపోయావా జగన్ రెడ్డి? అంటూ క్వశ్చన్ చేశారు. అలాగే, తిరుమల గోశాల వ్యవహారంలో అబద్దాలు చెప్పి భంగపడ్డావు.. ఇంకా నీ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు జగన్ రెడ్డి అని అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు.

సింగరేణి ,ఆర్ వి ఎన్ ఎల్ ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనం: భట్టి విక్రమార్క మల్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 22,(సాక్ష్యం న్యూస్),

దేశంలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అత్యంత కీలకమని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ మధ్య ఇటీవల జరిగిన 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ఒప్పందమే గొప్ప నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ, రాజస్థాన్ మధ్య గతంలో చేసుకున్న సోలార్, థర్మల్ విద్యుత్ ఒప్పందాలను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ తోరకలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి గొప్ప నిదర్శనమని పేర్కొంటూ దీన్ని వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లేలా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పనున్న 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లలో ఒకటైన సింగరేణి 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణపు పనులకు వచ్చే నెల రెండో వారంలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బీహెచ్ ఈ ఎల్కు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇరు కంపెనీలు సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రాజస్థాన్ లో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల కోసం భూ పరిశీలన ఒక సారి పూర్తయిందని, మరో సారి అధికారుల బృందం అక్కడికి వెళ్లి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరు రాష్ట్రాల్లోని భౌగోళిక పరిస్థితులను గొప్ప అవకాశంగా మార్చుకోవడానికి చేసుకున్న ఈ ఒప్పందంలో పేర్కొన్న విధంగా విద్యుత్ ప్లాంట్లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడం ద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో హరిత ఇంధన ఉత్పత్తి దిశగా కీలకమైన నిర్ణయాలు తీసుకుంటోందని, 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రస్తావించారు.ఇరు రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుపై మంచి పురోగతి ఉండటంపై రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ఒప్పందం అమలులో భాగంగా ఆర్ వి యూ ఎన్ ఎల్ నుంచి కూడా సమన్వయ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్లు, రాజస్థాన్ ఆర్ వి యూ ఎన్ ఎల్ చీఫ్ ఇంజినీర్ వి.పి గార్గ్, ఇతర అధికారులు తదితరులు,పాల్గొన్నారు.

సింగరేణిలో మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నుండి 16 వేలకు పెంపు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 22,(సాక్ష్యం న్యూస్)

ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని రూ. 10 వేల నుండి రూ.16 వేల కు పెంచుతూ మంగళవారం యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టారు. 2000 లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే దీనిని వర్తింపజేశారు. అన్ని ఏరియాల నుండి అర్హులు ఉండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంతవరకు ఏడాదికి రూ.6000 లు చొప్పున స్కాలర్ షిప్ ను కంపెనీ ప్రతి ఏడాది అందిస్తూ వచ్చింది. స్కాలర్ షిప్ మొత్తాన్ని పెంచాలని వచ్చిన విజ్ఞప్తి మేరకు 2010లో దీనిని రూ.10 వేలకు పెంచారు.కాగా ఇటీవల గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో స్కాలర్షిప్ గా చెల్లించే మొత్తాన్ని రూ.10 నుండి రూ.16 వేలకు పెంచాలని, స్కాలర్షిప్ వర్తింపును కూడా 2000 ర్యాంకు లోపు నుండి 8000 ర్యాంకు లోపు వరకు పెంచాలని గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. దీనికి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. ఆయన ఆదేశం మేరకు సవరించిన స్కాలర్ షిప్ నకు సంబంధించిన సర్క్యులర్ ను డైరెక్టర్ పా జారీ చేశారు.ఈ ఉత్తర్వులు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వర్తిస్తుందని, ఈ మేరకు అన్ని ఏరియాల నుండి జూన్ 15 లోపు దరఖాస్తులు పంపించాలని డైరెక్టర్ పా వెల్లడించారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి రూ.16,000 చొప్పున స్కాలర్ షిప్ గా సంస్థ చెల్లిస్తుందని, అలాగే జేఈఈ మెయిన్స్ (ఎన్.ఐ.టి), ఎయిమ్స్, బిట్ సాట్ (బిట్స్-పిలాని) లో ప్రవేశం పొందిన వారికి అత్యుత్తమ ర్యాంకు ఆధారంగా స్కాలర్ షిప్ ను వర్తింపజేయనున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాగ్దేవి విద్యార్థుల ప్రభంజనం

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఏప్రిల్ 22:

జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ భాగంలో అమీనా 468 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించారు. అలానే అక్షయ 466 మార్కులు అమృత వర్షిని ,వైశాలి 465 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో సంజన 436 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించారు అలానే ఫరీహ, పాయల్ సింగ్ , మదియా తరహ 435 మార్కులు సాధించారు సెకండ్ ఇయర్ ఎంపీసీ భాగంలో నవనీత్ గౌడ్ 992 మార్కులు బైపిసి విభాగంలో రబ్

ష 991 మార్కులు సఫూరా 989 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి అధ్యాపకులు అందరూ కూడా ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన బోధన అందించి విజయం సాధించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్ ,రాఘవేంద్రరావు, నాగేందర్, సతీష్ రెడ్డి ,బాబుల్ రెడ్డి ,రఘువరన్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జ్యోతినందన్ రెడ్డి ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య,యాకూబ్ ,హుస్సేన్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా విద్యార్థుల విజయ ఢంకా...

- రికార్డులు బద్దలు కొట్టిన విద్యార్థులకు బోధించిన అధ్యాపకులకు ధన్యవాదాలు కాలేజీ యాజమాన్యం

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం ఏప్రిల్ 22:

జిల్లా కేంద్రం లోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు పాలమూరులో విజయ దుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం 2025 పరీక్షా ఫలితాలలో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత విజయం సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఇ. వైష్ణవి-468/470, యం. ఉపేంద్ర - 468/470, యం. విజయలక్ష్మి- 467/470, డి. 5-467/470,467/470, -467/470, 2.5-466/470, 5-466/470, 5-466/470, 2.5-466/470, 3.25-466/470, 5-466/470, 5.2-466/470, కె. శోభరాణి-466/470, యం. నవీన్ కుమార్-466/470, పి. నితిన్-466/470, త్రిష-466/470 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ విభాగంలో నెక్కొండ హాసిని 436/440, కె. వైష్ణవి - 436/440, పి. సుప్రజ - 435/440 మార్కులతో రికార్డులు సృష్టించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో అత్యధికంగా బి. అక్షిత 994/1000, సాధించి జిల్లా కేంద్రంలోనే టాపర్ గా నిలిచారు. ఎల్. అమోఘ్ 993 /1000, యం. భవిత- 992/1000, డి. శివజ్యోతిక-992/1000, తమీమ ఫాతిమ-992/1000, ఎన్. వర్షిత్ గౌడ్ 992/1000 అద్భుతమైన మార్కులను సాధించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో ఎ. అక్షిత - 994/1000,సాధించిన జిల్లా లోనే టాపర్ గా నిలిచారు. అజీం కౌసర్ 991/1000, జైన్ఖిన్ మొహమ్మద్- 990/1000, ముదావత్ భూమిక - 990/1000 అద్భుత మార్కులను సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపిసి విభాగాలలో 400 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 514 గురు విద్యార్థులున్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ బైపీసీ విభాగాలలో 900 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 462 గురు విద్యార్థులున్నారు. ఇట్టి ఫలితాలు సాధించిన విద్యార్థి బృందానికి, ఇట్టి ఫలితాలకై అహర్నిశలు కృషిచేసిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ప్రతిభ కళాశాల సలహాదారులు కె. మంజులాదేవి, వి. లక్ష్మారెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి, కె. రఘువర్ధన్ రెడ్డి, కె.జనార్ధన్ రెడ్డి, జి.వెంకటేశ్వర్ రెడ్డి , ప్రిన్సిపాల్స్ అభినందనలు తెలిపారు.

కార్పొరేట్ కాలేజీల ప్రకటనల్లో స్టార్లు

అల్లు అర్జున్, శ్రీలీలలపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

విజయవాడ,ఏప్రిల్22(సాక్ష్యం): ఇటీవల ఐఐటి ,జేఈఈ ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా కార్పొరేట్ కాలేజీలు స్టార్స్ తో ప్రకటనలను గుప్పించడంపై వామపక్ష విద్యార్థి విభాగం ఎ.ఐ.ఎస్.ఎఫ్. మండిపడింది. అయ్యింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ హీరోయిన్ శ్రీలీలపై ఫైర్ అయ్యింది. ఎందుకంటే వీరిద్దరూ కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్స్ వ్యవహరిస్తున్నారు. అయితే... వారు ఏ కాలేజీలను ప్రమోట్ చేస్తున్నారో... ఆ యా విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నాయని ఎ.ఐ.ఎస్.ఎఫ్. ఆరోపించింది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన నటీనటులపై కేసులు పెట్టినట్టుగానే వీరిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసింది. కాలేజీలు, వాటి యాజమాన్యం చేసే దారుణాలను పట్టించుకోకుండా కేవలం కోట్ల పారితోషికానికి ఆశపడి ఇలాంటి ప్రకటనలు చేయడం తగదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విజయవాడ సిటీ కౌన్సిల్ తెలిపింది. సహజంగా స్టార్స్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రమోట్ చేస్తే... అక్కడ విద్యా, వసతి సౌకర్యాలు బాగుంటాయని విద్యార్థులు భావిస్తారని, కానీ కాలేజీలో చేరిన విద్యార్థుల జీవితాలతో ఆ యా సంస్థలు ఆడుకుంటున్నాయని వాపోయింది. వీరు నటించే యాడ్స్ కారణంగా విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అల్లు అర్జున్, శ్రీలీలపై చర్యలు తీసుకోవాలని ఎ.ఐ.ఎస్.ఎఫ్. డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు నీళ్ళు వదిలి, లక్షలు ఆర్జించడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారి నిర్వహిస్తున్న హాస్టల్స్ లో కనీస వసతులు కూడా ఉండకపోవడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఎ.ఐ.ఎస్.ఎఫ్. పేర్కొంది. ఇలాంటి కార్పొరేట్ కళాశాల అకృత్యాలను వాటి బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించే నటీనటులు గమనించాలని, చాలా కాలేజీలు ఎక్కడో నార్త్ లో వచ్చిన ర్యాంకులను తమ విద్యా సంస్థలకు వచ్చినట్టుగా చూపిస్తున్నారని, వీటి నిజానిజాల నిగ్గు తేల్చాల్సి ఉందని వారు డిమాండ్ చేశారు.

పారదర్శకంగా రేషన్ విధానం: నాదెండ్ల

ఏలూరు,ఏప్రిల్22(సాక్ష్యం): ఏలూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకమైన రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం అని తేల్చి చెప్పారు. కానీ, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో రేషన్ మాఫియా విచ్చలవిడిగా కొనసాగింది అని ఆరోపించారు. ఇప్పుడు, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితిని చక్కబెడుతున్నాం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంత అరాచకం జరిగిందో ప్రజలకు బాగా తెలుసు అని పేర్కొన్నారు. కాగా, పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుంది.. నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు.

విశాఖలో భూకేటాయింపుల కుంభకోణం

విశాఖపట్టణం,ఏప్రిల్22(సాక్ష్యం): విశాఖలో భూ కేటాయింపులతీరుపై అనుమానాలు ఉన్నాయని, వాటి వివరాలను బయటపెట్టాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. ఈ కేటాయింపులు లోపభూయిష్టంగానే కాకుండా దోచిపెట్టేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షెల్ కంపెనీల సృష్టికర్త చంద్రబాబు అని ఆరోపించారు. షెల్ కంపెనీలకు ప్రభుత్వ భూములను కట్టబెడుతున్నారు.. ఉర్సా కంపెనీకి కార్యాలయం లేదు ఒక ఉద్యోగి లేడు.. ఫిబ్రవరి నెలలో కంపెనీ ఏర్పాటు- చేస్తే ఏప్రిల్ లో భూములు కేటాయించారు.. విశాఖలో విలువైన భూములను ప్రైవేట్ సంస్థలకు నామమాత్రపు ధరకు కూటమి ప్రభుత్వం కట్టబెట్టేస్తోంది అని మండిపడ్డాడు. ఊరు పేరు లేని ఉర్సా సంస్థకు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమి కేటాయిస్తున్నారు.. ఈ కంపెనీకి భూ కేటాయింపులపై దేశవ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతుంది అని అమర్‌నాథ్ పేర్కొన్నారు. అయితే, ఎన్డీయే కూటమి ప్రభుత్వ భూ కేటాయింపులపై పెద్ద ఎత్తున అనుమానాలు ఉన్నాయని మాజీ మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. జాతీయ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నారా లోకేష్ తక్కువ రేటుకు భూములు కేటాయించడం మా విధానమని చెప్పారు..ఈ పదినెలల్లో కేటాయించిన భూ కేటాయింపులపై అనేక అనుమానాలు ఉన్నాయి.. వాటన్నింటినీ బయట పెట్టాలి అని డిమాండ్ చేశారు. లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది అని గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు.